నాణేలతో చిత్రించిన గణపతి

పది పైసల నాణేలతో గణపతి చిత్రం

గజ్వేల్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త): వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీ రామకోటి భక్తసమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు, కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామ రాజు చిన్న పదిపైసల నానాలతో గణపతి చిత్రాన్ని చిత్రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు వినూత్నంగా 1988 నాటి చిన్న పదిపైసలను ఉపయోగించి గణపతి చిత్రాన్ని అద్భుతంగా చిత్రిం చినట్లు పేర్కొన్నారు. రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించిన ఈ చిత్రానికి భక్తులు తిలకిస్తున్నారని, భక్తితో ఆరాధిస్తే భగవంతుని కరుణకటాక్షాలు పొందవచ్చు న్నారు. ప్రతి ఒక్కరు దైవారాధాన చేయాలన్నారు.

చీటింగ్ కేసులో నిందితునికి యేడాది జైలు శిక్ష

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త : చీటింగ్ కేసుల్లో నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష,రూ.వెయ్యి జరిమానా విధిస్తూ శుక్రవారం అడిషనల్ జుడిషియల్ మేజిస్ట్రేట్ వల్లాల శ్రావణి యాదవ్ తీర్పునిచ్చినట్లు టూ టౌన్ సీఐ వి.రవికుమార్ తెలిపారు. సిద్దిపేట పట్టణంలోని కంచరి బజార్‌కు చెందిన ఉల్లోజు రమేష్ చిన్నకోడూరు మండలం గోనెపల్లికి చెందిన జంగిటి తిరుపతి వద్ద 12 తులాల బంగారం తీసుకొని బంగారు అభరణాలు చేసి ఇస్తానని నమ్మించి తీసుకొని ఆభరణాలు చేయకుండా బంగారం ఇవ్వకుండా అడిగితే బెదిరింపులకు గురి చేయడంతో బాధితుడు టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. జంగిటి తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి సీఐ కెయ్యాల సైదులు కేసు నమోదు చేసి నిందితుడు ఉల్లోజు రమేష్‌ను రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. కేసు పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జిషిట్ దాఖలు చేయగా న్యాయమూర్తి వల్లాల శ్రావణి యాదవ్ నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష రూ. వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు సీఐ వి.రవికుమార్ తెలిపారు. కేసులో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రూపరెడ్డి వాదనలు వినించారని పేర్కొన్నారు.

ఏడుపాలయ ఆలయ ఇఓగా బాధ్యతులు స్వీకరిస్తున్న మోహన్‌రెడ్డి

వనదుర్గా భవాని ఆలయ ఇఓగా మోహన్‌రెడ్డి

పాపన్నపేట, సెప్టెంబరు 22, ప్రభాతవార్త: ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ ఇఒగా మోహన్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు గణేష్ గడ్డ గణపతి ఆలయం ఇఒగా విధులు నిర్వహిస్తున్న మోహన్‌రెడ్డిని వనదుర్గా భవాని ఆలయానికి పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు ఆలయ ఇఒగా విధులు నిర్వహించిన సార శ్రీనివాస్‌ను చాకరి మెట్ల సహకార ఆనేయస్వామి ఆలయానికి బదిలీ చేసిన విషయం పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన ఇఒగా బాధ్యతలు స్వీకరించిన మోహన్‌రెడ్డిని బదిలీపై వెళుతున్న సార శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. అందరి సహకారంతో ఆలయాభివృద్ధికి తన వంతు సేవలు అందచేస్తానని ఇఒ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.ఆలయ కమిటి చైర్మన్ బాల గౌడ్, సభ్యులు పాల్గొన్నారు.

అర్హత లేని వారికి ప్రభుత్వ పథకాలు

ప్రభుత్వ పథకాలకు మేము అర్హులం కామా పాలమాకులలో ప్లెక్సీ సంచలనం

పాలమాకుల బస్టాండు సమీపంలో వెలిసిన ప్లెక్సీ

నంగునూర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్ పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుంటే కానీ గ్రామాల్లోని లోకల్ లీడర్లు తమ మాయజాలంతో నిజమైన నిరుపేదలకు సంక్షేమ పథకాలను అందించకుం డా తమకు అనుకూలంగా ఉన్న వారికే ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని బాధితులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మంత్రి హరీష్‌రావు ప్రత్యేక చొరవ చూపి నిజమైన నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించే విధంగా చూడాల న్నారు. నిజమైన నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదంటూ శుక్రవారం బాధి తులు పాలమాకుల బస్టాండు వద్ద తమ ఫోటోలతో కూడిన ప్లెక్సీ వేశారు. ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలకు మేము అర్హులం కామా అని నిరసన వ్యక్తం చేస్తూ పాలమాకుల గ్రామానికి చెందిన ఎండి.రఫిక్, శనిగరం కనకయ్య, నాగిరెడ్డి, రాజిరెడ్డిల ఫోటోలతో కూడిన ప్లెక్సీ హుస్నాబాద్ సిద్దిపేట రోడ్డు పాలమాకుల బస్టాండు వద్ద ప్లెక్సీ కట్టి నిరసన వ్యక్తం చేశారు. ప్లెక్సీలో తమకు మైనార్టీ లోన్, డబుల్ బెడ్ రూం, బీసీ లోన్, గృహలక్ష్మీ వంటి పథకాలుకు మేము అర్హులం కామా మాకు ఎందుకు ఇవ్వరు అంటూ ప్లెక్సీ ఏర్పాటు చేసి వినూత్న రీతిలో బాధితులు నిరసన వ్యక్తం చేశారు.

25 లోపు చెరుకు బకాయిలు చెల్లించాలి

విస్మరిస్తే కర్మాగార వేలానికి చర్యలు యాజమాన్యానికి కలెక్టర్, ఎస్పీల హెచ్చరిక

రైతుల చెరుకు బకాయిలపై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యేలు

జహీరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త: మండలంలోని కొత్తూర్(బి) గ్రామంలోని ట్రైడెంట్ చక్కర కర్మాగార యాజమాన్యం చెరుకు రైతులకు బకాయి పడ్డ డబ్బులను సోమవారం లోపు రైతులందరికి చెల్లించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా ఎస్పీ యం రమణకుమార్‌లు యాజమాన్యానికి హెచ్చరించారు. శుక్రవ రం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో కలెక్టరేట్ కార్యాలయంలో చెరుకు బకాయిలపై ప్రత్యే సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, కేన్ కమిషనర్ బద్రు మాలోత్, రాష్ట్ర ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం, బిఆర్ఎస్ నేత ఢిల్లీ వసంత్, ట్రైడెంట్ కర్మాగార యాజమాన్యం రామ్‌నాథ్, లీజు దారులు వవినోద్ బేడిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ శరత్ మాట్లాడుతూ ఈ నెల 20వ తారీఖు లోపు బకాయిలు అన్ని చెల్లిస్తామని యాజమాన్యం హామి చేసిందని గుర్తు చేశారు. సోమవారం లోపు రైతులందరికి బకాయిలు చెల్లించకుంటే ఆర్ఆర్ యాక్ట్ ప్రకారం కర్మాగారాన్ని వేలం వేస్తామని పత్రిక ప్రకటన విడుదల చేస్తామని హెచ్చరించారు.

ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక

వెల్దుర్తి, సెప్టెంబర్22 ప్రభాతవార్త: మండల కేంద్రమైన మాసాయిపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీర్ ముంతాజ్ అలీ అన్నారు. జిల్లా స్థాయిలో పాల్గొనేందుకు గాను కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో జూనియర్, సీనియర్ బాలురు, బాలికల జట్లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థిని, విద్యార్థులు మెదక్‌లో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్వేతకుమారి తెలిపారు.

ఎంపికైన క్రీడాకారులు

మెదక్ నుంచి పోస్టల్ ఆఫీస్‌ను తరలించొద్దు

రాస్తారోకోలో పీసీసీ నేతలు సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణ

మెదక్ మున్సి పాలిటీ, సెప్టెంబర్22 ప్రభాతవార్త: మెదక్ నుండి మరో కార్యాలయం తరలింపుకు రంగం సిద్ధ మైంది. సుమారు 18 ప్రధాన కార్యాలయాలు సిద్దిపేటకు ఇప్పటికే తరలిపోగా, తాజాగా పోస్టల్ డివిజనల్ కార్యాలయం కూడా మెదక్ నుండి తరలిస్తున్నారనే వార్తలు జిల్లాలో ప్రకంపనలు రేపుతున్నాయి. ఈ అంశంపై శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆందోళనలకు దిగింది. పీసీసీ నేతలు సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణలు మెదక్‌లోని హెడ్ పోస్ట్ ఆఫీస్ ముందు భారీ ఆందోళనకు దిగారు. వందలాదిగా వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు మెదక్ ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఎక్కడికక్కడా వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. ఈ ఆందోళనతో భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ప్లకార్డులు ప్రదర్శిస్తూ భారీ నిరసన చేపట్టారు. మంత్రి హరీష్‌రావు, ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మల తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. పోస్టల్ డివిజనల్ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇక్కడి నుండి కార్యాలయం తరలించవద్దని విజ్ఞప్తి చేశారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి కార్యకర్తలను పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం కాంగ్రెస్ నేతలను సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

ఇందిరమ్మ ఇస్తే.. హరీష్‌రావు ఎత్తుకెళ్తున్నారు

దివంగత ప్రధాని ఇందిరాగాంధీ మెదక్‌లో పోస్టల్ డివిజనల్ కార్యాలయాన్ని మంజూరు చేసి అధ్భుతమైన భవనం కట్టించారని, ఆ కార్యాలయాన్ని సిద్ధిపేటకు తరలించాలని మంత్రి హరీష్‌రావు కుట్ర పూర్తి వైఖరికి తెర లేపారని పీసీసీ నేతలు చౌదరి సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణలు ఆరోపించారు. ఈ మేరకు వారు విలేకరులతో మాట్లాడుతూ మెదక్ నుండి అనేక కార్యాలయాలను ఇప్పటికే తరలించారని, ఇందిరమ్మ ఇచ్చిన పోస్ట్ ఆఫీస్‌పై కన్నేసి దానిని కూడా తరలిస్తున్నారని మండిపడ్డారు. పోస్టల్ డివిజన్ కార్యాలయం తరలింపు మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డి ద్వారా తీవ్ర ఒత్తిడి, కుట్ర జరుగుతుందని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే అసమర్థ వైఖరి వల్ల మెదక్ నుండి కార్యాలయాలు ఒక్కొక్కటిగా తరలిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో భవిష్యత్‌లో మరిన్ని ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జంగర్ల గోవర్ధన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, హఫీజ్ మొల్సబ్, వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీలు శివకుమార్, ప్రసాద్‌గౌడ్, రాయిన్‌పల్లి ఎంపీటీసీ శ్రీహరి, సీనియర్ నాయకులు పంతులు భూమన్న, రామాయంపేట మాజీ పట్టణ అధ్యక్షులు దాకి స్వామి, అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు భరత్‌గౌడ్, అనుదీప్, అసెంబ్లీ యువజన జనరల్ సెక్రటరీ సంతప్ప, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ చౌదరి, చిన్నశంకరంపేట మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాడూరు నవీన్, సంజీవ్, అల్లాడి వెంకటేష్, కడియాల మల్లేష్, కొర్విపల్లి రాంచంధర్, బొగడ భూపతిపూర్ సంజీవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం, మహిపాల్, నాగేందర్, గౌతమ్, సంపత్, చింటూ, లడ్డు, కిషన్, కోటి రాజు, మధుసూధన్, వెంకటేష్, భిక్షపతి, మహేష్, ప్రభాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రాస్తారోకో చేస్తున్న పీసీసీ నేతలు సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణతోపాటు నాయకులు

పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు : మంత్రి హరీష్‌రావు

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ మరింత పటిష్టంగా ఉండేలా..పార్టీ బలోపేతం చేసే దిశగా పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా బిఆర్ఎస్ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షులుగా తొగుట మండలం కాన్గల్ గ్రామానికి చెందిన ఎం.డి.నహీం, సిద్దిపేట పట్టణానికి చెందిన చెందిరెడ్డి మహేష్‌రెడ్డిని పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులుగా, ఎం.డి. యాసీమ్‌ను పట్టణ పార్టీ కార్యదర్శింగా నియమించారు. ఈ మేరకు మంత్రి హరీషిరావు నియమించినట్లు తెలిపారు. పార్టీ బలోపేత కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. తమపై నమ్మకం ఉంచి పదవులు అప్పగించిన మంత్రి హరీష్‌రావుకు, పదవులు రావడానికి సహకరించిన పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు జ్యూడిషయల్ అధికారాలు కల్పించాలి

డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్22 ప్రభాతవార్త: రాజ్యాంగబద్ధ సంస్థ అయిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్‌కు జ్యూడిషయల్ అధికారాలు కల్పించాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ డిమాండ్ చేశారు. గత మూడు సంవత్సరాలుగా డీబీఎఫ్, ఇతర దళిత సంఘాలు చేసిన అనేక పోరాటాలు, హైకోర్టే డెటైలైన్ విధించడంతో తప్పని, తప్పించుకోలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్‌గా బక్కి వెంకటయ్య, సభ్యులను నియమించడం పట్ల డీబీఎఫ్ హర్షం ప్రకటిస్తుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం అమలులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం, వివక్ష పాటిస్తుందన్నారు. చట్టం ప్రకారం ముఖ్యమంత్రి అధ్యక్షతన హైపవర్ కమిటీ ఏర్పాటు చేసి ప్రతి ఆరు నెలలకు ఒకసారి దళితులపై దాడులు అరికట్టేందుకు సమీక్ష చేసి చర్యలు తీసుకోవాల్సిన ముఖ్య మంత్రి నేటికి పట్టించుకోలేదన్నారు. రాష్ట్రస్థాయిలో ప్రజా సంఘాలతో కూడిన వనిజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయకుండా చట్టాన్ని యధేచ్ఛగా ఉల్లంఘించారన్నారు. ప్రతి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులతో ఏర్పాటు చేయాల్సిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలు మెజారిటీ బీఆర్ఎస్ నాయకులకు పునరావాస కేంద్రంగా మార్చారన్నారు. దళితులపై దాడులు చేస్తున్న నిందితులను అరెస్టు చేసి జైలుకు పంపకుండా 41 సీఆర్పీసీ సాకుగా చూపి నిందితులను పోలీసులే స్టేషన్ బెయిల్ ఇస్తూ ఎస్సీ, ఎస్టీల ప్రత్యేక రక్షణ చట్టం స్ఫూర్తిని నీరుగార్చడంతో నిందితులు తిరిగి దాడులు చేయడం, రాజీ కోసం బాధితులను భయభ్రాంతులకు గురిచేయడం షరమామూలుగా మారిందన్నారు. జాతీయ ఎస్సీ కమీషన్‌కు ఫిర్యాదు చేయడంతో బాధితులకు ప్రస్తుతం నామమాత్రంగా నష్టపరి హారం చెల్లిస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీలపై దాడుల నివారణకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ రూట్ మ్యాప్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీల సంఘాల నిరంతర ఒత్తిడి ఉద్యమాలతోనే చట్టాలను అమలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు.

రైతులకు రుణ మాఫీ, కొత్త రుణాల పంపిణీ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి

కలెక్టర్ బ్యాంకు అధికారులకు ఆదేశాలు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : రైతులకు రుణ మాఫీ, కొత్త రుణాల పంపిణీ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ బ్యాంకు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లాలోని బ్యాంకు, వ్యవసాయ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో కలిసి మాట్లాడారు. ఎపీజీవీబీ బ్యాంకులో వేల మంది రైతులకు గానూ రూ.60 కోట్లు, ఎస్‌బీఐ బ్యాంకులో 6 వేల మంది రైతులకు గానూ రూ.35 కోట్లు, యుబిఐ బ్యాంకులో 4 వేల మంది రైతులకు గానూ రూ.20 కోట్లు ఇతరత్రా బ్యాంకులలో సుమారు 4 వేల ఖాతాలకు గానూ రూ.50 కోట్లు పెండింగ్ రైతు రుణమాఫీ నగదును వేగంగా రైతులకు అందజేయాలన్నారు. డిబిటి పెల్యుర్ 256 పెండింగ్ ఉన్న ఖాతాలను రుణమాఫీ పోర్టల్‌లో ఎస్‌బిఐ. ఎపిజీవిబి బ్యాంకుల్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. వివిధ బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న రుణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ అధికారులు ఎడిఎ, ఎఓలు బ్యాంకర్ల దగ్గర నుంచి వివిధ గ్రామాల్లో పెండింగ్ జాబితాను తీసుకోవాలన్నారు. బ్యాంకు మేనేజర్లు, ఆర్ ఎంలు పూర్తి వివరాలతో కూడిన సమాచారాన్ని వేగంగా తనకు అందించాలని ఎల్డిఎంకి తెలిపారు. బ్యాంకర్ల ఆర్ ఎంలు సమావేశాలకు విధిగా హాజరు కావాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్త రుణాలు అందుకునేందుకు అర్హత కలిగిన రైతుల వద్దకు వ్యవసాయ అధికారులు వెళ్లి రైతులకు రుణాలకు సంబంధిత విషయాలను తెలుపాలన్నారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులతో రైతు వేదికల్లో సమావేశాలు నిర్వహించి క్రాప్ లోన్లు తీసుకునేలా రైతులను ప్రేరణ కల్పించాలన్నారు. బ్యా ంకులు వంద చొప్పున ప్రతి రోజు రుణాలను అందించాలన్నారు. ట్రైకర్ లోన్ పెండింగ్‌లో ఉన్న 20 రుణాలు, 131 ఎస్సీ కార్పోరేషన్ రుణాలను క్యాంపులు పెట్టి వారం లోపు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యజిత్, డిడ్పిఎ పీడీ జయదేవ్ ఆర్యా, ఎస్‌బిఐ అర్ఎం అరుణ్‌జ్యోతి, యుబిఐ డిఆర్ఎం రాఘవ, రిజనల్ అధికారులు, మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

సిద్దిపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నాం : మంత్రి హరీష్‌రావు



మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకుంటున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : సిఎం కెసిఆర్ ఆశీస్సులు, ప్రజల ఆశీర్వాదంతో సిద్దిపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామని..అన్ని వర్గాల వారికి న్యాయం చేసి సమ్మిళిత అభివృద్ధిని సాధించామని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట పట్టణంతో పాటు జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్త లు మంత్రి హరీష్‌రావు అధ్వర్యంలో శుక్రవారం అ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ తీర్థం పుచ్చు కున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నాడు సిద్దిపేటతో పాటు జిల్లాలో మంచి నీటి సమస్య తీవ్రంగా ఉండేదని నేడు అ సమ స్య పూర్తిగా తీరిపోయిందన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించుకుని శుభ్రమైన సిద్దిపేటగా మార్చుకున్నామన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో అన్ని విద్యాలయాలను అందుబాటులోకి తెచ్చామన్నారు. రంగనాయకసాగర్ పూర్తి చేసుకొని లక్ష ఎకరాలకు సాగునీరు అందించుకుంటున్నామన్నామన్నారు. కోమటిచెరువు ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దుకున్నామన్నారు. సిద్దిపేట జిల్లా, సిద్దిపేటకు రైల్ కూత, సిద్దిపేటకు గోదావరి జలాలు తెచ్చుకున్నామని వివరించారు. గతంలో నాయకులు హామీలు ఇచ్చి ఓట్లు అడిగే వారిని తర్వాత ఒక్క పని చేయ లేదన్నారు. రాబోయే రోజుల్లో సిద్దిపేటకు పరిశ్రమలు తీసుకరావడం జరుగుతుందన్నారు. సిద్దిపేట పట్టణ మాజీ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు బొమ్మదారి పద్మ, మాజీ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, సీనియర్ కాంగ్రెస్ మహిళా నాయకులు చంద్రశేఖర్ అధ్వర్యంలో 55 మంది అనుచరులతో కలిసి బిఆర్ఎస్‌లో చేరారు. అలాగే కండ్లకోయ బాలకృష్ణ, కండ్ల కొయ మమతలతో పాటు పలువురు కా ంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధిలో భాగస్వాములమవు తామన్నారు. మంత్రి హరీష్‌రావును రాబోయే ఎన్నికల్లో లక్ష 50 వేల మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. సిద్దిపేట దేశ స్థాయి గుర్తింపు హరీష్‌రావుతోనే సాధ్యమైందన్నారు.బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, నాయకులు దరిపల్లి శ్రీనివాస్, మహ్మద్ చాంద్, నరేష్, లగిశెట్టి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి చేయాలి

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త): మండలంలోని అధికారులు, నాయకులు సమన్వయంతో పనిచేసి జగదేవ్‌పూర్ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని మండల పరిషత్ అధ్యక్షుడు బాలేషంగౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బాలేషంగౌడ్ ఆధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. మొదటగా వ్యవసాయాధికారి నివేదికను చదివి వినిపించగా అనంతరం వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. అనంతరం పీర్లపల్లి ఎంపిటిసి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో పైసలు ఇవ్వనిదే పైలు కదలడంలేదని, వివిధ గ్రామాలలో పిటటి సమస్యలను పరిష్కరించేందుకు కూడా వేల రూపాయలు డిమాండ్ చేస్తున్నారని, పేద రైతుల నుండి పెద్దమొత్తంలో లంచాలు తీసుకుంటూ రెవెన్యూ అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆర్ఐ నాగరాజు స్పందిస్తూ భూ సమస్యలు తమ పరిధి కాదని సమాధానం చెప్పారు. ఎంపిపి బాలేషంగౌడ్ జోక్యం చేసుకొని ఆర్డీఓకు ఫోన్ చేసి తహసీల్దార్‌ను సర్వసభ్య సమావేశానికి పంపించాలని తెలిపారు. అదేవిధంగా మండలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జగదేవ్‌పూర్ వైద్యాధికారులు వెల్లడించారు. రెండు రోజుల పాటు జ్వరం ఉంటే వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. విద్యుత్ ఏఈ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని చెప్పగా ఇటిక్యాల సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రామంలో లూజ్ వైర్ల సమస్య ఉందని మూడు సంవత్సరాలుగా చెప్పినప్పటికీ పరిష్కారం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పల్లె ప్రకృతి వనంకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని తెలిపారు. మునిగడప ఎంపిటిసి కిరణ్‌గౌడ్ మాట్లాడుతూ డిడిలు కట్టిన రైతుల వద్ద విద్యుత్ సిబ్బంది అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇటిక్యాల సర్పంచ్ చంద్రశేఖర్‌గుప్త మాట్లాడుతూ 20 అంగన్‌వాడీ కేంద్రాలకు ఎల్ఈడి టివిలు అందజేస్తానని సభలో వెల్లడించారు. అదేవిధంగా మండల కో-ఆప్షన్ సభ్యుడు ఎక్బాల్ మాట్లాడుతూ జగదేవ్‌పూర్‌లో షాదిఖానా, చాట్లపల్లిలో

ఎంపిపి బాలేషంగౌడ్

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి బాలేషంగౌడ్

మైనార్టీ భవనం నిర్మాణాల కోసం నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సభ దృష్టికి తెచ్చారు. ఇదిలా ఉండగా తెలంగాణ ప్రజా గాయకుడు గద్దర్, సాయిచంద్ మృతి పట్ల సభలో సంతాపం వ్యక్తం చేస్తూ మౌనం పాటించారు. అనంతరం పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, వైస్ ఎంపిపి భగవాన్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌గౌడ్, మండల ఫోరం అధ్యక్షుడు కావ్య దర్గయ్య, రైతుబంధు మండల కో-ఆర్డినేటర్ బట్టు సుధాకర్‌రెడ్డి, సూపరింటెండెంట్ ఆంజనేయులు, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు భానుప్రకాష్, భిక్షపతి, రవి రాజేశ్వరి, చంద్రశే

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి గోవింద్

పంటల నమోదు కార్యక్రమం పూర్తయింది

సమీక్షా సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి గోవింద్

రామాయంపేట, సెప్టెంబరు 22, ప్రభాతవార్త: జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ ఆధ్వర్యంలో రామాయంపేట డివిజన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఖరిఫ్ సీజన్‌లో పంటల నమోదు కార్యక్రమం, రైతుబంధు, బీమా, రుణమాఫీ, ఎరువుల లభ్యతవంటి అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పంట నమోదు కార్యక్రమం పూర్తయిందని, అదేవిధంగా రైతు బీమా క్లెమ్ పరిష్కారం త్వరగా పూర్తయ్యే విధంగా సంబంధిత పత్రాలను అధికారులకు పంపించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రుణమాఫీకి సంబంధించి రైతుల విన్నపాలను సేకరించి బ్యాంకు అధికారులకు అందించాలని, రుణమాఫి పొందిన రైతుల జాబితాను బ్యాంకు అధికారుల నుండి సేకరించి ఎవరైనా రైతులు క్రాప్ లోన్ రెన్యూవల్ చేసుకోనట్లైతే, రెన్యూవల్ చేసుకొనే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని, వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు, వ్యవసాయ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వసంత సుగుణ, రామాయంపేట, నిజాంపేట, చేగుంట,నార్సింగి మండల వ్యవసాయాధికారులు, విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలి

ఎంపీపీ స్వరూపనరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్

మాట్లాడుతున్న స్వరూప నరేందర్‌రెడ్డి

వెల్దుర్తి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని శ్రీశక్తి భవనంలో మండల సమైక్య 15వ వార్షిక మహాసభ సర్వ సభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, బీఎల్‌డీపీఎం వెంకట్, స్రీనిధి రీజనల్ మేనేజర్ గంగారాం, ఎస్ఐ మధుసూదన్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల సమైక్య జమ, చెల్లింపులు, ఆదాయ, వ్యయాలు, సాధించిన విజయాలు, రాబోవు సంవత్సరానికి ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. ప్రణాళికలు తయారు చేసుకొని వ్యక్తిగత ఆదాయం పెంపుకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. లోన్ తీసుకున్న ప్రతి ఒక్కరు, గ్రామ సంఘం అప్పులను అభివృద్ధికి విని యోగించాని, ప్రతి వ్యక్తి పరిశుభ్రతను పాటిస్తూ వ్యాధులు సోకకుండా చూసుకోవాలన్నారు. మహిళలు తీసుకున్న అప్పులను వంద శాతం రికవరీ చేయాలని సూచించారు.మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలన్నారు. మహిళలకు ప్రభుత్వం అన్నివిధాలా ప్రోత్సా హం ఇస్తుందని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నాయి. ఈ కార్యక్రమంలో ఏపీఎం శంకరయ్య, హెచ్‌ఆర్ఏపీఎం వినోద్, సీబీవో ఆడిటర్ దత్తాత్రి, సీసీలు సత్యం, యాదగిరి, శ్రీనివాస్, కిషన్, రజిత, మండల సమైక్య అధ్యక్షురాలు భవాని, కోశాధికారి సునీత, వినోద, శ్యామల, గ్రామ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.

గ్రామాల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ భాగ్యలక్ష్మీరెడ్డి

చిన్నశంకరంపేట, సెప్టెంబరు 22,ప్రభాతవార్త: గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీపీ భాగ్య లక్ష్మీరెడ్డి సూచించారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శుల సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామస్థులకు పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలన్నారు. గ్రామాలలో మొక్కలను నాటడానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని పారిశుధ్యం లోపించకుండా చూడాలన్నారు. హరితహారంలో నాటిన మొక్కలను పరిశీలించి ఎదగని మొక్కలను తొలగించి కొత్త మొక్కలను నాటాలన్నారు. దొమల మందును మురికికాల్వల వెంట, అలాగే నీరు నిల్వ ఉన్నచోట పిచికారి చేయించాలన్నారు. మరుగుదొడ్ల వినియోగంపై గ్రామస్థులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి పనులను పరిశీలిస్తామన్నారు. విధుల పట్ల అలసత్వం వహించోద్దన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్,ఎంపీవో గిరిధర్‌రెడ్డి, ఏపీవో వెంకటసాయి గౌడ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త: జడ్పీ ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్(స్కూల్ గేమ్స్ ఫేడరేషన్) క్రీడా పోటీలు శుక్రవారంతో ముగిసాయని, హెచ్ఎం డిప్లా రాథోడ్ తెలిపారు. అండర్ 14 బాలికల విభాగంలో వాలిబాల్ ఆటలో మదూర్, ఖోఖో,కబడ్డీ ఆటలో చిన్నశంకరంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలు మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ రతన్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త: పట్టణానికి చెందిన గీతారాణి కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధడుతూ శుక్రవారం నాడు మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందించారు. ఆమె వెంట బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పట్లోరి రాజు, లక్ష్మారెడ్డి, కుమార్‌గౌడ్, శ్యాం,లతీఫ్ తదితరులున్నారు.

చివరి దశకు చేరుకున్న అరుంధతి కళ్యాణ మండపం పనులు

బెజ్జంకి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త: మండల కేంద్రంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం చేపట్టిన అరుంధతి కళ్యాణ మండపం నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి అవుతుండడంతో ప్రజలకు అందుబాటులోకి రానుంది. మండల వ్యాప్తంగా షెడ్యూల్ కులాల్లో జరిగే వివాహ వేడుకల్లో ఖర్చును తగ్గించి అదుకోవడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర అర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్,ప్రజాప్రతినిధుల ప్రత్యేక కృషితో రూ.1.10 లక్షలతో నిర్మాణ పనులు చేపట్టారు. ఈ క్రమంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా పనులు అలస్యంగా జరగడంతో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రత్యేక చొరవ తీసుకొని కాంట్రాక్టర్‌ను మార్చి అరుంధతి కళ్యాణ మండపం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించడానికి కృషి చేస్తున్నారు. కాగా వివాహ ఖర్చు తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా అరుంధతి కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టడం జరిగిందని ఎంపిపి లింగాల నిర్మల తెలిపారు. త్వరలోనే కళ్యాణ మండపాన్ని ప్రారంభించి వినియోగంలోకి తీసుకవస్తామన్నారు.

తుది దశకు చేరుకున్న అరుంధతి కళ్యాణ మండపం పనులు

బడుగుల కష్టాలను పాటల రూపంలో మలిచిన ఘనత గద్దర్‌దే

ప్రొఫెసర్ కోదండరామ్

నర్సాపూర్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:

బడుగు బలహీన వర్గాల కష్టాలను పాటల రూపంలో మలిచి పాడటంతోపాటు పాటల రూపంలో తెలియజేయాలని కళాకారులకు నేర్పించిన ఘనత ప్రజా గాయకుడు గద్దర్‌కే దక్కిందని ప్రొ. కోదండరామ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్‌లో జెజ్జనకరి కళాబృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గద్దర్ సంతాప సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణాలో అనేక మంది కవులు, కళాకారులు ఉన్నప్పటికి గద్దర్ మాత్రం ప్రత్యేక శైలిలో ప్రజల కష్టాలను పాట రూపంలో వినిపించడంతో పాటు ప్రజలు సైతం తమ కష్టాలను పాటరూపంలో వినిపించాలని నేర్పించాడన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో భాగంగా అమ్మా తెలంగాణా మా ఆకలి కేకల రాజ్యమా అనే పాటతో అందరిని కదిలించాడన్నారు. ప్రపంచ వ్యాప్తంగా గద్దర్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ఆయన చూసిన బాటలో పయనించి స్వార్థం లేని పోరాటాలు చేయాలని కళాకారులకు, యువకులకు పిలుపునిచ్చారు.గద్దర్ కూతురు వెన్నెల మాట్లాడుతూ ప్రజలకు తన జీవితాన్ని అంకితమిచ్చాడన్నారు. గద్దర్ ఉద్యమ విప్లవం కావడంతో అనేక భూ సమస్యలు, పెత్తందార్ల ఆగడాలు లేకుండా పోయాయన్నారు పేద బడుగు బలహీన వర్గాలతో నిరంతరం వెంట ఉంటూ ప్రశ్నించే గొంతుకగా గెలిచాడని అన్నారు. గద్దర్ పైసల మనిషి కాదని స్వార్థం లేని మనిషని అన్నారు. వారసుల కావాలంటే త్యాగం చేసే గుణం ఉండాలని పదే పదే మాకుటుంభ సభ్యులతో అనేవాడని అన్నారు. గద్దర్ నిశ్శబ్ద విప్లవంతో అనేక విజయాలను సాధించాడని తెలిపారు.ఆయన చూపిన బాటలో యువకులు పయనించి ముందుకు సాగాలని అన్నారు. ఈకార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి,ఎంపిపి లు ఫోరం జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి కోడలు సుహాసినిరెడ్డి, నాయకులు శ్రీనివాస్‌గుప్త, శివ్వంపేట మండల బిఆర్ఎస్ కోశాధికారి గంగాధర్, కళాకారులు శ్రీశైలం, రమేశ్, యాదాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రొ. కోందరామ్

కష్టపడి బతుకుతున్నాం.. కావాలని ఆరోపణలు చేస్తున్నారు

కొల్చారం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:

తాము కష్టపడి బతుకుతున్నామని, కావాలని ఇబ్బందులకు గురిచేస్తున్న ఎనగండ్ల గ్రామానికి చెందిన రేషన్‌డీలర్ బాలరాజుపై చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన కొల్చారం నర్సింలు, లావణ్య దంపతులు ఆరోపించారు. శుక్రవారం దుంపకుంటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొల్చారం మండల పరిధిలోని ఎనగండ్ల, దుంపలకుంటలోని మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారి పక్కన సర్వేనెంబర్ 330/74 లో 1 ఎకరం 20 గంటల, 330/245లో 2 ఎకరాలు, 330/286లో 1 ఎకరం భూమి తమ తాతల కాలం నుండి సాగుచేసి జీవనం కొనసాగిస్తున్నామని, భూముల ధర పెరగడంతో తమకు, తమ గ్రామానికి చెందిన రేషన్ డీలర్‌కు వివాదం నెలకొనడం, ఆరోపణలు చేయడం, విషయం కోరుట్‌కు వెళ్లడం జరిగిందని, కావాలని కక్షపూరితంగా తమను తీవ్ర ఇబ్బందుల పాలు చేస్తున్న రేషన్ డీలర్ బాలరాజుపై చర్యలు తీసుకోవాలని, ఆయన తప్పుడు ధృవపత్రాలు సృష్టించి డీసీసీబీ బ్యాంకులో లక్షల రూపాయల లోన్‌లు తీసుకున్నారన్నారు. ఈ విషయం సమాచారం హక్కు చట్టం 2005 సెక్షన్ బి ప్రకారం రుజువుచేస్తానని స్పష్టం చేశారు. అదే కాకుండా దుంపలకుంట సమీపంలో 12 షటర్లు అక్రమంగా నిర్మించారని ఆరోపించారు. చట్టపరంగా దేనికైనా సిద్ధమని, చట్టాన్ని అతిక్రమించి తాను ఎప్పుడు ముందుకు పోనని, దుంపలకుంట సమీపంలో రికార్డుకు 400 ఎకరాలు ఉండగా, పట్టాలో మాత్రం 600 ఎకరాలు చూపిస్తున్న విషయం వాస్తవం ఉందని, దానిలో ఏదైనా నాకు సంబంధించిన భూమి ఉంటే వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నానని కొల్చారం నర్సింలు, లావణ్య దంపతులు అన్నారు.

మాట్లాడుతున్న కొల్చారం నర్సింలు దంపతులు

దేవాలయ నిర్మాణానికి 50 సంచుల సిమెంట్ అందజేత

షాద్‌నగర్, సెప్టెంబర్ 21, (ప్రభాతవార్త) :

షాద్‌నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండల పరిధి గల నిర్జవెల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ దేవాలయం నిర్మాణానికి తన వంతు సహాయం గా 50 సంచుల సిమెంట్‌ను గురువారం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ మేరకు గురువారం షాద్‌నగర్‌లోని ఆయన స్వగృహంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు డబ్బులను అంద జేసి రసీద్ స్వీకరించారు. ఈసందర్భంగా ఎం.డి.ఇబ్రహీం మాట్లాడుతూ... పుట్టిన ఊరికి ఏదైనా చేయడానికి తను ఎప్పుడు సిద్ధంగా ఉంటానని, గ్రామంలో నిర్మించే ఎల్లమ్మ దేవాలయానికి తన వంతుగా సహాయం అందించడం చాలా సంతోషంగా ఉందని, గ్రామంలో కులమతాలకు అతీతంగా అందరు కలిసి కట్టుగా ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. అనందరం గ్రామస్థులు, ఆలయ అభివృద్ధి కమిటీసభ్యులు ఇబ్రహీంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బోడరాజుపై పోలీసులకు బీఎస్పీ ఫిర్యాదు

కొందుర్గు, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త) :

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్‌పై అనుచిత వ్యాక్యాలు చేసిన బోడ రాజుపై మండల బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు దుర్గని శ్రీను అధ్వర్యంలో శుక్రవారం కొందుర్గు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ప్రశాంత్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీకి దీటుగా బీఎస్పీ పార్టీ బలపడుతుండటంతో కాంగ్రెస్ పార్టీలో ఏమి చేయాలో తోచక బోడరాజు లాంటి చెంచాలను వాడుకొని మా రాష్ట్ర అధ్యక్షునిపై బురద జల్లుతున్నారని ఆరోపించారు. ఇకనైనా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు బోడ రాజు చేత కాంగ్రెస్ పార్టీ క్షేమాపణ చెప్పించకపోతే ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలను ఏకం చేసి కాంగ్రెస్ పార్టీని కనుమరుగు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు తోండపల్లి దర్శన్, రాజేష్‌చాహాన్, గోర్లకాడి శ్రీనివాస్, శ్రీనివాస్ రాథోడ్, ఉదయకృష్ణ, యాదగిరి, రామకృష్ణ, ఆనంద్, రాజు, పాల్గొన్నారు.

మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా మంజుల

యాచారం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

యాచారం మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మండల పరిధిలోని తాటి పర్తి గ్రామానికి చెందిన మోతేకాని మంజుల, ఉపాధ్యక్షురాలిగా తక్కలపల్లి గ్రామానికి చెందిన నందినిలను నియమించడంతో శుక్రవారం టిపిసిసి ఉపాధ్యక్ష డు మల్‌రెడ్డి రంగారెడ్డి వారికి తొగ్రూరులోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాల యంలో నియామక ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం, నిరుపేదల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. క్రమశిక్షణతో పనిచేసే వారికి పార్టీలో పదవులు వస్తాయని, కష్టపడి పనిచేసే కార్యకర్తలందరికీ గుర్తింపు ఉంటుందన్నా రు. బీఆర్ఎస్ పార్టీ వైఫల్యాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ రానున్న ఎన్నికల్లో కాం గ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి, మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వ ర్లు, మండల వైస్ ఎంపిపి కొడవటికంటి శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మస్కు నరసింహ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు అమృతసాగర్, బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుబ్బురు మల్లిక, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరారం వెంకటరెడ్డి, ఎంపిటిసి కొర్ర అరవింద్ నాయక్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడె ంట్ మోటే శ్రీశైలం, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పాండురంగారెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కోరే జగదీష్, తాడిపర్తి సర్పంచ్ దూసా రమేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బినమోని యాదగిరి, ఉపా ధ్యక్షుడు పాండు పాల్గొన్నారు.

మెడికల్ ఆఫీసర్‌కు సమ్మె నోటీస్ అందజేసిన ఆశా వర్కర్లు

యాచారం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఈ నెల 25వ తేదీ నుండి జరిగే ఆశా వర్కర్ల రాష్ట్ర వ్యాప్త సమ్మె సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఆశా వర్కర్లు మండల వైద్యాధికారి ప్రియాంక, డిప్యూటీ తహసీ ల్దార్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి. బ్రహ్మయ్య, సిఐటియు మండల కార్యదర్శి ఎస్. చందునాయక్‌లు మాట్లాడుతూ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 25వ తేదీ నుండి నిరవధిక సమ్మె చేపడు తున్నట్లు తెలిపారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని, టిబి, స్కూటమ్ డబ్బాలను ఆశాలతో మోపించకూడదని, టిబి, లె ప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్‌సి, ఏరియర్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు రూ. 1000 చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 32 రకాల రిజిస్టర్లు ప్రభుత్వం ప్రింట్ చేసి సప్లయ్ చేయాలని, ప్రసూతి సెలవులపై వెంటనే సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. 25వ తేదీ వరకు ప్రభుత్వం స్పందించి యూనియన్ నాయకులతో చర్చించి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో 25వ తేదీ నుండి నిరవధిక సమ్మె నిర్వహించి ప్రభుత్వం దిగి వచ్చే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఆశా వర్కర్లు ముక్తాభాయ్, శోభారాణి, పద్మ, లలిత, స్వాతి, నాగమణి, లక్ష్మమ్మ, గరిష జంగమ్మ, మమత, బాలమ్మ, సువర్ణ, నర్సమ్మ, సుశీల, పద్మ, బుజ్జి, సువర్ణ, యాదమ్మ, గౌస్య, అలివేలు, రమా దేవి, మంజుల, స్వరూప, లలిత, గోవిందమ్మ, బేగం, ప్రమీల, వైదేహి, బాలమణి, శోభారాణి, గిరిజ, సువర్ణరాణి, యాదమ్మ, సైదమ్మ, స్వరూప పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు

యాచారం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మండలపరిధిలోని అయ్యవారిగూడెంగ్రామంలో శుక్రవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సును నిర్వహించింది. కళాకారుల బృందంతో ఆట పాటలతో బ్యాంకు కల్పిస్తున్న సదుపాయాలను గురించి వివరించారు. వివిధ రకాల లోన్లు, డిపాజిట్లు, వడ్డీ, భీమా తదితర పథకాలను గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భం గా బ్యాంకు మేనేజర్ కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంకు కల్పిస్తున్న సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, కళాకారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాదిగ జాతికి నమ్మక ద్రోహం చేస్తున్న బిజెపిని బొంద పెడతాం

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ్మా మాదిగ

షాద్‌నగర్, సెప్టెంబర్ 22, (ప్రభాతవార్త) : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టకుండా మాదిగ జాతికి నమ్మక ద్రోహం చేస్తున్న బీజేపీ పార్టీని వచ్చే ఎన్నికల్లో బొందపెడతామని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పెంటనోళ్ల నర్సింహ్మామాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్ట డించే కార్యక్రమాన్ని చేపట్టంతో పెద్ద ఎత్తున ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకొని ముట్టడి కార్యాక్రమాన్ని చేపట్టారు. దీంతోరు పోలీసులు పోలీసులు అడ్డుకునే ప్రయత్నంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అనంతరం పోలీసులు ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘం నాయకులను అరెస్టులు చేసి అదిబట్ల పోలీస్‌స్టే షన్‌కు తరలించారు.మహాజన సోషలిస్టు పార్టీ రంగారెడ్డి జిల్లా రావుగళ్ల బాబుమాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాని బానుప్రసాద్, ఎంఎస్పీ సీనియర్ నాయకులు మద్దిలేటి మాదిగ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఇంచార్జీ కొమ్ము మహేష్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో సెంట్రింగ్ సామాగ్రి దొంగలు

జహీరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:

ఈ నెల 20వ తేదీన పట్టణానికి చెందిన సెంట్రింగ్ కాంట్రాక్టర్ మహ్మద్ సోహెల్ ఆహ్మద్ (28)కు చెందిన సెంట్రింగ్ సామాగ్రిని తస్కరించిన నలుగురు నేరస్తులను శుక్రవారం అదుపులోకి తీసుకుని సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి రఘు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను డిఎస్పి వెల్లడించారు. డిఎస్పి కథనం ప్రకారం... కాంట్రాక్టర్ మహ్మద్ సోహెల్ ఈ నెల 20న సాయంత్రం పట్టణంలోని గుల్షన్ నగర్ కాలనీలో షహనాజ్ ఇంటి నిర్మాణానికి ఉపయోగించే సెంట్రింగ్ సామాగ్రిని అక్కడే స్టోర్ రూంలో భద్రపర్చి వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు సదరు సమాగ్రిని దోచుకెళ్లినట్లు సోహెల్ ఫిర్యాదు మేరకు 20న కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. శుక్రవారం నమ్మదగిన సమాచారం మేరకు హెగ్గెల్లి చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా అశోక్ లీల్యాండ్ ఆటో (టిఎస్ 15యుఎఫ్ 3285)ని పరిశీలించగా పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ మహ్మద్ సోమేల్ (21), న్యాల్‌కల్ మండలం మిర్జాపూర్‌కు చెందిన డ్రైవర్ మహ్మద్ ఆహ్మద్ (24), కార్ మెకానిక్ మహ్మద్ జమీర్ (24), ఆటోడ్రైవర్ మహ్మద్ శోహెబ్ (21)లు జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శనగర్, రాచన్నపేట, గుల్షన్ నగర్ కాలనీల్లో, అల్లాన కంపెనీ దగ్గర గల లెజెండ్ వ్యాలీ వెంచర్ నందు, దిగ్వాల్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇండ్ల స్టోర్ రూంలలో భద్రపర్చిన సెంట్రింగ్ బాక్స్‌లను దోచుకున్నట్లు పేర్కొన్నారన్నారు.

ఇదిలా ఉండగా మహ్మద్ సోహెల్, శోహెబ్‌లు న్యాల్‌కల్ మండలంలోని ఖలీల్‌పూర్ గ్రామ శివారులోని రోడ్డు పక్కన గల టివిజయస్ జూపిటర్, మోటార్ సైకిల్, కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా మన్నెల్లి తాలుకా రజగిరి గ్రామం నందు స్పెలెండర్ మోటర్ సైకిల్, వికారాబాద్ జిల్లా దారూర్ మండలం నాగ సముందర్ గ్రామ శివారులో ఫ్యాక్టరీ సమీపంలో పార్కు చేసిన హీరో హోండా షైన్ మోటార్ సైకిల్లను దొంగలించినట్లు ఒప్పుకున్నారన్నారు. దోచుకున్న సమాగ్రిని, మూడు మోటార్ సైకిల్‌లను అమ్మగా వచ్చిన 4లోల రూపాయలను నేరానికి ఉపయోగించిన ఆటోలు స్వాదీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నేరస్తులను రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్పి వివరించారు.

కేసు వివరాలను వెల్లడిస్తున్న డిఎస్పి రఘు

ఆరో గ్రామీణ పేదరిక నిర్మూలన వార్షికోత్సవం

నార్సింగి, సెప్టెంబరు 22 ప్రభాతవార్త : మండల కేంద్రంలో శుక్రవారం రైతువేదికలో ఆరో గ్రామీణ పేదరిక నిర్మూలన వార్షికోత్సవం మహిళా మండల సమైక్య అధ్యక్షురాలు లక్ష్మీనర్సమ్మ, ఆధ్వ ర్యంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ సబిత, పిడి శ్రీనివాస్ పాల్గొన్నారు. వీరితో పాటు రైతుబందు అధ్యక్షులు లింగారెడ్డి, ఏపిఎం అశోక్, ఎమ్మార్పీ కరీంలు జ్యోతి ప్రజ్వలన చేశారు. వారిని మండల సమైక్య సభ్యులు, సిబ్బంది సభ్యులు శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎంపీపీ సబిత, డిఆర్ డిపో శ్రీనివాస్ మాట్లాడుతూ 357 గ్రూపులు మహిళా సంఘాలు బ్యాంకుల ద్వారా రుణాలు పొందుతూ ఆర్థికంగా ఎదుగుతూ సమాజానికి కొత్త కొత్త వ్యాపారాలు రాణించాలని అబివృద్ధి దిశగా ముందుగా సాగాలని అన్నారు. సంఘాల ద్వారా అనేకమంది మహిళా సంఘాల సభ్యులు పాడి పరిశ్రమ అగ్రికల్చర్ నూతన వ్యాపారాలు చేస్తూ చాలామంది సంతోషంగా ఉన్నారని అన్నారు. నార్సింగి మహిళా సంఘాలు కూడా అదే బాటలో నడవాలని ఆయన పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో కూడా మహిళా సంఘాలు పారదర్శకంగా పనిచేయడం ఎంతో సంతోషకరం ఉందన్నారు. ఎంపీపీ సబిత, లింగారెడ్డి, కరీంలు మాట్లాడుతూ మహిళలంటే ఒక శక్తి అని పేర్కొ న్నారు. మహిళలు ద్రడ సంకల్పంతో ముందుకు సాగితే ఏదైనా రాణించగలరని అన్నారు. ప్రభు త్వాలు కూడా 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం అశోక్, సీసీలు శంకర్, సుల్తానా, ఆకౌంటెంట్ రమేష్, ఎస్బీఐ బ్యాంక్ మేనేజర్ రాజాభూషణం, రైతుబంధు అధ్యక్షులు లింగారెడ్డి, వివిధ గ్రామాల వివోఏలు



పంచాయతి కార్యదర్శికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

అనుమతులు లేకుండా చేపట్టిన

వెంచర్ నిర్మాణ పనులను నిలిపివేయాలి

బెజ్జంకి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా చేపట్టిన వెంచర్ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని గుగ్గిళ్ల గ్రామ సర్పంచ్ సీతలక్ష్మీ అన్నారు. గ్రామ శివారులో గల 47/బి/1, 47/బి/2, 47/సి/2,48/1, 48/2 సర్వేనంబర్‌లోగల భూమిలో పంచాయతీ పాలకవర్గం సంబంధితశాఖల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కొంత మంది వ్యక్తులు అక్రమంగా వెంచర్ నిర్మాణా చేపట్టారని వెంటనే నిర్మాణ పనులను నిలిపివేయాలని పంచాయతీ పాలకవర్గం పంచాయతీ కార్యదరి ్శ మహిపాల్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగ్గిళ్ల తిరుపతి,వార్డు సభ్యులు సంతోష్‌కుమార్, తడిసిన రాజు, పంతంగి సాయిప్రసాద్‌గౌడ్, సరిత,పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు సన్మానం

ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌ను సత్కరిస్తున్న సర్పంచ్, గౌడ సంఘం నేతలు

కోహెడ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త: మండల పరిధిలోని కూరెళ్ల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీమావురాల ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి సహకరించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే ఓడితల సతీష్‌కుమార్‌ను శుక్రవారం సర్పంచ్ గాజుల రమేష్ ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సత్కరించారు. దేవాలయ నిర్మాణానికి రూ.లక్ష విలువ చేసే సామాగ్రిని ఇప్పించడం సంతోషంగా ఉందన్నారు. దేవాలయ నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యేకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని గౌడ సంఘం నాయకులు కోరుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అవుల మహేందర్, కూరెళ్ల మాజీ సర్పంచ్ తాళ్లపల్లి ఎల్లయ్యగౌడ్, బత్తిని వెంకన్న, బుర్ర వెంకటస్వామి, ముంజ కనకయ్య, కత్తి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

-సిడిపిఓ జయశ్రీ, ఎంపిటిసి లింగాల శ్రీనివాస్

అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం దృశ్యం

అక్కన్నపేట, సెప్టెంబరు 22, ప్రభాతవార్త : అంగన్‌వాడీ కేంద్రాలను గర్భిణిలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఒ జయశ్రీ, ఎంపిటిసి లింగాల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రామవరం గ్రామంలోని అంగన్‌వాడీ సెక్టార్‌లోగల ఏడు అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు పోషణ అభియాన్, అన్నప్రసన్న, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో బాలింతలకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఎంపిటిసి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత అంగన్‌వాడీలను ప్రభుత్వం బలోపేతం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుజాత, రేణుక, టీచర్లు అనిత, రేవతి, రమ, ఏఎన్ఎం జ్యోతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలి

అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహిస్తున్న పాడిరైతులు

హుస్నాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త : సిఎం కెసిఆర్ 2018లో పాలు పోసే రైతులకు ఇచ్చిన హామీ మేరకు లీటరుకు నాలుగు రూపాయల బోనస్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం పాల ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కేసీఆర్ రాష్ట్రంలో పాలుపోసే రైతులకు ప్రభుత్వం తరుపున ఒక్క లీటరుకు రూ. 4 ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చి విస్మరించారని మండిపడ్డారు. హామీ ఇచ్చి ఏండ్లు గడుస్తున్నా నెరవేర్చడం లేరని వాపోయారు. ఇచ్చిన హామీ మేరకు తమకు రావాల్సిన ప్రోతాహాన్ని వెంటనే మంజూరు చేయాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మ్యాదరబోయిన వేణుయాదవ్, రైతులు జూల జ్యోతికుమార్, బూరుగు సతీష్‌కుమార్, బూరుగు యాదగిరి, సావుల కనుకయ్య, గొర్ల వెంకన్న, వేల్పుల నాగార్జున్, రాగుల కనుకయ్య, సాంబరాజు, సంజీవరెడ్డి, మహేందర్‌రెడ్డి, వాణిందర్‌రెడ్డి, చావుల మల్లేశం, కాశబోయిన వెంకటి, గుర్రాల హన్మిరెడ్డి పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి విరాళం ఇస్తా

-గిరిజన సంఘం జిల్లా నాయకులు గుగులోతు రాంబాబునాయక్

అక్కన్నపేట, సెప్టెంబరు 22,ప్రభాతవార్త : మండలంలోని పెద్దతండా గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శీతా్ల భవాని సొంత భూమి 10 గుంటలు విరాళంగా ఇస్తానని గిరిజన సంఘం జిల్లా నాయకులు గుగులోతు రాంబాబునాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ పెద్దతండా గ్రామపంచాయతీకి పక్కాబిల్డింగ్ మంజూరైందని మంజూరైన పంచాయతీ కార్యాలయాన్ని సర్పంచ్ ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా తన ఇంటి వద్ద ఉన్న కాళీ స్థలంలో నిర్మించాలని చూస్తున్నారన్నారని, కార్యా లయం అనేది గ్రామంలో ఉండే ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధం గా ఉండాలని, ప్రజల అభిప్రాయాన్ని తీసుకుని కట్టాలని సూచించారు. ఇదివరకే గ్రామంలో నిర్మించిన డంపింగ్‌యార్డు, శ్మశానవాటిక, నర్సరీలను ప్రజాభిప్రాయం తీసుకోకుండా నిర్మించడంవల్ల ప్రజలు వాటిని వినియో గించుకోవడం లేదన్నారు.

ఘనంగా కుంకుమ పూజలు

కొమురవెల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని అర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ నిత్యాన్న సత్రంలో ఏర్పాటుచేసిన వినాయకుడు నవరాత్రోత్సవాల సందర్భంగా ఘనంగా పూజలందుకుంటున్నారు. ప్రతి నిత్యం భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.శుక్రవారం అర్యవైశ్య సంఘం అధ్వర్యంలో వినాయకుడికి కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.

కుంకుమ పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

వినాయక మండపం వద్ద కుంకుమార్చన

గజ్వేల్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త): అయ్యప్పనగర్ కాలనీలోని వినాయక మండపం వద్ద శుక్రవారం మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి హాజరై వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గణపతిని పూజిస్తే అంతా మంచి జరుగుతుందని, అయ్యప్ప కాలనీలో రెండు దశాబ్దాలుగా గణపతిని ఏర్పాటు చేస్తూ కాలనీవాసులు ఐకమత్యంతో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, వినాయక ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు కాళిప్రసాద్, అధ్యక్షుడు మోతె వీరారెడ్డి, గుజ్జేటి రామచంద్రం, మాందాల తిరుపతిరెడ్డి, బండ్ల స్వామి, ఒగ్గు మల్లేశం, అంజిరెడ్డి, గోపాల్‌రెడ్డి, నారాయణరెడ్డి, శివకుమార్‌చారి, శ్రీను, పెద్ది ప్రభాకర్‌రెడ్డి, రాజులు, మల్లేశం, యాదవరెడ్డి, జీవన్‌రెడ్డి, తేజ, కిరణ్, వంశీ, సాయికిరణ్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాసవీనగర్‌లో...

గజ్వేల్ పట్టణంలోని 13వ వార్డు వాసవినగర్‌లో

వాసవినగర్‌లో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

సహాయ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో శుక్రవారం విశేష పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఈసందర్భంగా వేద పండితుడు శ్యామ్‌పంతులు మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా వినాయక విగ్రహం ఏర్పాటుచేసి వాసవీనగర్ కాలనీవాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకుంటున్నారని, ఈ సంవత్సరం వినాయక మండపం అతిపెద్దగా ఏర్పాటుచేసి పెద్ద వినాయక విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. 13వ వార్డుకు ప్రత్యేకత సంతరించుకుందని, హిందూ ముస్లింలు భాయి భాయి అనడానికి నిదర్శనం వాసవీనగర్ అని స్థానిక కౌన్సిలర్ షహనాజ్ సమీర్, సహాయ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు బ్రహ్మాండంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విరాసత్‌అలీ

మదీనా కాంప్లెక్స్ పనులకు నిధుల కేటాయింపు

గజ్వేల్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త): గజ్వేల్ పట్టణంలోని మదీనా కాంప్లెక్స్ పనులకు రూ.75 లక్షలు, మజీద్ మరమ్మతులకు రూ.25 లక్షలు కేటాయించడం జరిగిందని బిఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకుడు ఖాజా విరాసత్‌అలీ, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, తంజుముల్ మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫ్ పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని సిఎం మినీ క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడుతూ ముస్లింల అభివృద్ధి కోసం సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు రూ.కోటి విడుదల చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. మదీన కాంప్లెక్స్, తంజుముల్ మజీద్, షాది ఖానా నిర్మించి ఇవ్వడంతో పాటు ఈద్గాకు స్థలం కేటాయించడం జరిగిందని, ప్రతి రంజాన్‌కు తోఫా రూపంలో కానుకలు ఇవ్వడం, ముస్లిం ఆడపిల్లల వివాహం కోసం లక్షా 116 రూపాయలు షాదిముబారక్ పథకం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. సిఎం కెసిఆర్‌కు ముస్లింలు ఎల్లప్పుడూ అండగా ఉండి బిఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతామన్నారు. నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్‌రావుతో పాటు ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డిలకు గజ్వేల్ ముస్లీం మైనార్టీల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పేదల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

-ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్

మర్కుక్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త): పేదల సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు రాజమైన కృష్ణయాదవ్ అన్నారు. మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన గుండ్లపల్లి సత్యనారాయణ ప్రైవేట్ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సిఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేసుకోగా మంత్రి హరీష్‌రావు సహకారంతో మంజూరైన రూ.22,500 చెక్కును శుక్రవారం లబ్ధిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గాయత్రి బాల్‌నర్సయ్య, ఏఎంసి డైరెక్టర్ పత్తి బాబు, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మహేష్, ఉపసర్పంచ్ పత్తి ఆంజనేయులు, వార్డు సభ్యులు సంగం నర్సింలు, నాయకులు వెంకటేష్, లతీఫ్ పాల్గొన్నారు.

యువ విగ్నేష్ మండలి ఆధ్వర్యంలో అన్నదానం

కొల్చారం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: మండలకేంద్రంలోని మంచినీళ్ల గైన్లలో ప్రతిష్ఠించిన వినాయక మండపం వద్ద యువ విగ్నేష్ గణేష్ మండలి ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణనాథునికి పూజలు నిర్వహించి అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ప్రసాద్, యువకులు పాపయ్య, రాజు, రవి, నాగరాజు, అనిల్ కుమార్, మల్లేష్, నవీన్, చౌరిగారి ప్రవీణ్, హరి, వెంకట్, చౌరిగారి శ్రీనివాస్, పిట్ల పాపయ్య, గణేష్ మండలి సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

కొల్చారం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మేలుకొలుపు పోలీసు కళాజాత బృందం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినిలకు సమాజంలో చదువు విలువ, అమ్మ నాన్నల విలువ, విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవడానికి మంచి విషయాలను తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్ ఉపయోగం, బాల్య వివాహాలు, సైబర్ నేరాల గురించి పోలీసు కళాజాత బృందం ఆట పాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహమ్మద్ గౌస్, కళాజాత బృంద సభ్యులు సురేందర్, షీటీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాల బాలికలకు అవగాహన కల్పిస్తున్న మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి

మహిళల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యం

గజ్వేల్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త): గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులోగల అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషకాహార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక వార్డు కౌన్సిలర్ షహనాజ్‌సమీర్ హాజరై మాట్లాడుతూ పోషకాహార వారోత్సవాలలో భాగంగా గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. గర్భిణీలకు సిఎం కెసిఆర్ అందిస్తున్న పథకాల గురించి అవగాహన కల్పించారు. గర్భిణీలకు ఇస్తున్న న్యూట్రిషన్ కిట్, కెసిఆర్ కిట్, రవాణా ఖర్చులకు డబ్బులు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. గజ్వేల్‌లో నిర్మిస్తున్న వంద పడకల మాతా శిశు సంరక్షణ కేంద్రం త్వరలో ప్రారంభించబోతున్నందున వార్డు మహిళలందరి తరపున సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ జరీనా తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్పీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని అరెస్ట్ చేయాలి

-బిఎస్పీ గజ్వేల్ ఇన్‌ఛార్జి కొండనోళ్ల నరేష్

మర్కుక్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఫిర్యాదు పత్రం చూపుతున్న బిఎస్పీ నేతలు

మర్కుక్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త): బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎన్ఆర్ఐ రాజ్ బోడపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలని బిఎస్పీ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొండనోళ్ల నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం మర్కుక్ పోలీస్‌స్టేషన్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజుపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపడానికి తన ఉద్యోగానికి రాజీనామా చేసి బిఎస్పీ పార్టీని బలోపేతం చేస్తుండడంతో ఇది భరించలేక రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీల కుట్రపూరిత చర్యల్లో భాగంగానే పలువురు కాంగ్రెస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోశాధికారి మొండి కర్ణాకర్, పాములపర్తి గ్రామ బూత్ అధ్యక్షుడు డి.బాలకిషన్, ఇప్పలగూడెం గ్రామ అధ్యక్షుడు టి.నవీన్, శరదని రాము, వంశీ, కరుణాకర్, శ్రీశైలం, భాను, నవీన్ పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బొర్రా అనిల్ కుమార్

రామాయంపేట, సెప్టెంబరు 22, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని మున్సిపల్ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బొర్రా అనిల్‌కుమార్ విమర్శించారు. సిఎం కేసీఆర్ ఇంటికో ఉద్యోగం అని చెప్పి మాట తప్పారని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా సిఎం కేసీఆర్ ఉపాధ్యాయ పోస్టులు 13086 ఖాళీలు ఉన్నాయని, వీటిని వెంటనే భర్తీ చేయాలని చెప్పి ఇప్పుడేమో కేవలం 5 వేల పోస్టులలో నోటిఫికేషన్ వేయడం దిక్కుమాలి చర్యగా ఆయన అభివర్ణించారు. ప్రభుత్వం రోజు రోజుకు తప్పుడు హామీలను ఇవ్వడం సరైన పద్ధతి కాదని,గత కాంగ్రెస్ ప్రభుత్వంలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ వేసి ఒకేసారి 50వేల ఉద్యోగాలను భర్తీ చేశామని ఆయన తెలిపారు. కాబట్టి వెంటనే ఉపాధ్యాయ ఖాళీలు కరెక్టుగా గుర్తించి ప్రభుత్వం కూడ వెంటనే మెగా డీఎస్సీ వేయాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేశారు.

రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి మేలు

బీజేవైఎం మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి దమ్మయ్యగారి భానుచందర్

రామాయంపేట మున్సిపాలిటీ, సెప్టెంబరు 22, ప్రభాతవార్త : రక్తదానం చేయడం వలన మనకు కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుందని మెదక్ జిల్లా బీజేవైఎం ప్రధానకార్యదర్శి దమ్మయ్యగారి భానుచందర్ అన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా సేవా సప్తహం రక్తదాన శిబిరంలో భాగంగా శుక్రవారం నాడు భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో భానుచందర్ పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో యువత ఉత్సాహం చూపించాలని దీనివల్ల చాలామంది ప్రాణాలను తగిన సమయంలో కాపాడవచ్చునని అన్నారు. అన్ని దానాలలో రక్తదానం చాలా గొప్పదని, రక్తదానం చేయడం వలన ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలలో యువత ముందుండాలని, నరేంద్ర మోడీ నాయకత్వంలో, కిషన్‌రెడ్డి, బండి సంజయ్ నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ఉదయ్ కుమార్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లాల విజయ్‌కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విగ్రం రాజన్‌గౌడ్

బిసిలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

-జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి విగ్రం రాజన్‌గౌడ్

పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: బీసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జాతీయ బీసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి విగ్రం రాజన్‌గౌడ్ అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేటలోని రేణుక ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించిన బీసీ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60 శాతానికి పైగా ఉన్న బీసీలను విస్మరిస్తున్నాయన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు చేపట్టాలన్నారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న బీసీ బంధు బీసీల్లో ఉన్న అన్ని కులాలకు వర్తింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీసీలు అందరూ ఐక్యంగా ఉండి తమ సత్తాను చాటాలని ఆయన అన్నారు. బీసీలను విస్మరిస్తే బీసీ సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల బాధ్యులు పల్లెబోయిన మాణిక్యం, రాజు, శ్రీనివాస్, ఉప్పరి సంగమేశ్వర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వరిలో ఉల్లికోడు నివారణపై రైతులకు అవగాహన

కొల్చారం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: వరిలో ఉల్లికోడుని సమర్థవంతంగా అరికట్టి దిగుబడికి నష్టం జరగకుండా నివారించుకోవచ్చని భారతీయ ప్రాంతీయ వరి పరిశోధనకేంద్రం శాస్త్రవేత్తలు ఆర్.ఎ.పద్మ, శ్రీదేవి అన్నారు. శుక్రవారం కోనాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మండల వ్యవసాయాధికారి శ్వేత ఆధ్వర్యంలో వరిలో ఉల్లికోడు నివారణపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ ప్రాంతీయ వరి పరిశోధన కేంద్రం, రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలు ఆర్ఎ. పద్మ, శ్రీదేవిలు హాజరై వరిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రవికుమార్, గ్రామ సర్పంచి కన్నారం రమేష్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మోత్కు మల్లేశం, ఏఈవో అంబిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జనాతా యువ మోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

మెదక్ అర్బన్, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త: ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని కేంద్ర పార్టీ పిలుపు మేరకు సేవాపక్షం కార్యక్రమాల్లో జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌కిరణ్ ఆధ్వర్యంలో శుక్రవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో రక్తదాన శిబిరం నిహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లాలోని మోర్చా నాయకులు, కార్యకర్తలు, బీజేపీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి నల్లాల విజయ్, ఎక్కలదేవి మధు, అసెంబ్లీ కన్వీనర్ సుబాష్‌చంద్రగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి భానుచందర్, సతీష్, మండల యువ మోర్చా అధ్యక్షులు హరీష్, రాజు, రాహుల్, మండల అధ్యక్షులు పోగుల రాజు,అధ్యక్షులు నాయిని ప్రసాద్, నాయకులు శివ, సంకోజు రాజు, నాగ ప్రభువుగౌడ్, లోకేష్ పాల్గొన్నారు.

అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది

రాయపోల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త : అన్ని దానాల కంటే అన్నదానం గొప్ప దానమని బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు కల్లూరి శ్రీనివాస్, మన్నె అంజనేయులు అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలంలోని కొత్తపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శ్రీసిద్ద వినాయక యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుని వద్ద అన్నదానం ఏర్పాటు చేయగా వారు ప్రారంభించి మాట్లాడారు. సిద్ద వినాయక యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు దాసరి బాల్‌నర్సింలు, మంతూరి యాదగిరి, రాజారం మధు, రాజాగౌడ్, మల్లేశం, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యానికి భరోసా సిఎం రిలీఫ్‌ఫండ్ : ఎమ్మెల్యే

హుస్నాబాద్, సెప్టెంబరు 22,ప్రభాతవార్త : పేదల ఆరోగ్యానికి భరోసా సిఎం రిలీఫ్ ఫండ్ అని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఏడుగురు గతంలో అనారోగ్యానికిగురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందడానికి అయిన ఖర్చులను సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ.2లక్షల 28వేలను చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి యువత...

సతీష్‌కుమార్‌కు పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న పార్టీలో చేరిన యువత

మండలంలోని బంజేరుపల్లి గ్రామానికి చెందిన 15 మంది యువకులు శుక్రవారం బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిత యువతకు ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు.

మృతుడి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం

మర్కుక్, సెప్టెంబర్ 22 (ప్రభాతవార్త): మండల కేంద్రానికి చెందిన తుప్పతి ముత్తయ్య తండ్రి నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుక

అంధకారంలో చౌటకూరు ఫ్లై ఓవర్

చౌటకూరు, సెప్టెంబరు 22, ప్రభాతవార్త: మండల కేంద్రమైన చౌటకూరు లోని జాతీయ రహదారి 161పై నిర్మించిన ఫ్లైఓవర్ కింది భాగంలో గ్రామాలకు వెళ్లే వహనాల కోసం బైపాస్ రోడ్డును నిర్మించారు. ఫ్లైఓవర్ చుట్టు పక్కల వీధి దీపాలు వీధి దీపాలను సైతం అలంకరించారు. ఎక్స్ ప్రెస్ బస్సులు ఫ్లైఓవర్ పై నుంచే వెళుతుండటంతో ప్రయాణీకులు ఫ్లైఓవర్ కింద దిగాల్సి వస్తోంది. గతంలో ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ సందర్భంగా వీధి దీపాలు ఏర్పాటు చేసి ఒక బస్టాండ్‌సైతం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వీధి దీపాలు లేకపోవడంతో చిమ్మ చీకటి ఉండటంతో ప్రయాణీకులు బస్సు దిగి గ్రామానికి చేరుకునేందుకు పాట్లు పడాల్సి వస్తోంది. విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకోవడం లేదని ప్రయాణీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఫ్లైఓవర్ కింద వీధి దీపాలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులతో పాటు ప్రయాణీకులు కోరుతున్నారు.

ఆధ్యాత్మికతతోనే మానవుడికి మోక్షం

అంతర్గామ మహారాజ్ కిరణ్ గజేంద్ర భారతి

కిరణ్‌గజేంద్ర భారతి మహారాజ్‌ను సన్మానిస్తున్న గ్రామ భక్తులు

నాగల్‌గిద్ద, సెప్టెంబరు 22, ప్రభాతవార్త: ఆధ్యాత్మిక చింతనతోనే మానవ జన్మకు మోక్షం లభిస్తుందని అంతర్గామ మహారాజ్ కిరణ్ గజేంద్ర భారతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఊట్‌పల్లి గ్రామానికి మహారాజ్ చేరుకోగా గ్రామ భక్తులు జ్ఞాపికనలు మహారాజ్‌కు అందచేసి ఘనంగా సత్కరించారు. గ్రామంలో నిర్వహించిన గణేష్ మండపంలో కొలువుదీరిన వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రవచనాలు చేశారు.

25న మండల పరిషత్ సమావేశం

జహీరాబాద్, సెప్టెంబరు 22, ప్రభావార్త: ఈ నెల 25వ తారీఖున ఎంఎపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి అధ్యక్షతన మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ పి సుమతి పేర్కొన్నారు. ఉదయం 11.30 గంటలకు ప్రారంభం అయ్యే సమావేశానికి మండల సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొనాలని సుమతి సూచించారు. అధికారులు తమ శాఖలకు సంబంధించిన పూర్తి ప్రగతి నివేదికలో సమయానుకూలంగా హాజరు కావాలని ఎంపిడిఓ సుమతి సూచించారు.

నేడు జహీరాబాద్‌కు మాజీ మంత్రి రాక

జహీరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త: ఈనెల 23వ తారీఖున జహీరాబాద్ పట్టణానికి మాజీ మంత్రి, జహీరాబాద్ కాంగ్రెస్ ముఖ్య సమన్వయ కర్త డాక్టర్ చంద్రశేఖర్ వస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పి నరసింహారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జహీరాబాద్ పట్టణంలో అసెంబ్లి పరిధిలోని ఆయా మండలాల పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం అవుతారన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన గణేశులను ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి, పార్టీ నాయకులతో కలిసి దర్శించుకుని పూజలు నిర్వహిస్తారన్నారు.

పట్టణ బిజెపివైఎం కార్యవర్గం ఏర్పాటు

పట్టణ బిజేవైఎం నూతన కార్యవర్గానికి బాధ్యతలు అప్పగిస్తున్న బిజెపి జిల్లా నాయకులు

జహీరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త: జహీరాబాద్ పట్టణ బిజేవైఎం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు నియమించారు. బిజేవైఎం పట్టణ పూర్తి కమిటి జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ అనిల్, అసెంబ్లి కన్వీనర్ నరేష్ పాటిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యవర్గంలో పట్టణ అధ్యక్షులుగా రూషబ్ దాదా,ప్రధాన కార్యదర్శిగా గురు, సుమిత్, ఉపాధ్యక్షులుగా ఉప్పరి రాజేష్, సాయి గణేష్, సర్ధార్సాయిల యాదవ్, మణికంఠ, కార్యదర్శిగా హుండీకర్ సంగు, హింగోలి జగదీష్, కార్యవర్గ సభ్యులుగా ఆదినిథ్, ఆకాష్, ప్రేమ్‌లను నియమించారు.

ప్రజలందరికీ గణనాథుని ఆశీస్సులు ఉండాలి

మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

గణనాథునికి పూజలు నిర్వహిస్తున్న పాండురంగారెడ్డి

అమీన్‌పూర్, సెప్టెంబర్22 ప్రభాతవార్త: అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయ మండపాలను మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమీన్‌పూర్ మున్సిపాలిటీ ప్రజలందరికీ గణనాథుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కల్పన ఉపేందర్‌రెడినడ, కొల్లూరు చంద్రకళ గోపాల్, బిజిలి రాజు, నవనీత జగదీష్, మంజుల ప్రమోద్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్, చౌటకూరి మహిపాల్‌రెడ్డి, ఆంజనేయులు, కొల్లూరి యాదగిరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

యాదవుల అభివృద్ధికి తెలంగాణ సర్కార్ పెద్దపీట

యాదవులకు గొర్రలను పంపిణీ చేస్తున్న దృశ్యం

దుబ్బాక, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త: యాదవులకు గొర్రెలను అందించి యాదవుల అభివృద్ధికి సిఎం కేసిఆర్ సర్కార్ పెద్దపీట వేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ చింతల పద్మప్రభాకర్, ఎంపిటిసి సంగెపు శోభ స్వామిలు అన్నారు. శుక్రవారం దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం అందింస్తున్న గొర్రెలను యాదవులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సర్కార్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి వర్గం ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. పశువుల వైదాధికారి డాక్టర్ శ్రీనివాస్, గ్రామ యాదవులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో పారదర్శకంగా అభివృద్ధి పనులు

అమీన్‌పూర్, సెప్టెంబర్22 ప్రభాతవార్త: అవినీతికి తావు లేకుండా మున్సిపాలిటీలో పారదర్శకంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 6వ వార్డు పీజేఆర్ ఎన్‌క్లేవ్‌లో 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంతర్గత మురుగునీటి డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. కాలనీలను అభివృద్ధిలో ముందు ఉంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ఇబ్బంది కలగకుండా ప్రత్యేక

అంతర్గత డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

దృష్టి వహిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని, రానున్న రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు చేపడతామని అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీని క్లీన్ అండ్ గ్రీన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా నిత్యం అందుబాటులో ఉండి సమస్యను పరిష్కరిసానతమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మహాదేవరెడ్డి, కల్పన ఉపేందర్‌రెడ్డి, మాధురి, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్, మహేందర్‌రెడ్డి, నల్ల మాధవరెడ్డి, కొండకల శ్రీనివాస్, కొల్లూరి యాదగిరి, చౌటకూరి మహిపాల్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్సులను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్

యువతకు ఉచిత డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్‌ల పంపిణీ

సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త: జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని 1వ వార్డు నలందానగర్ కాలనీలో యువతకు ఉచిత డ్రైవింగ్ లర్నింగ్ లైసెన్స్‌లను మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్ అందచేశారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్‌ను వార్డు సభ్యులు నర్సింలు, శ్రీకాంత్, విక్రాంత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అందకు ముందు కాలనీలో ప్రతిష్టించిన వినాయుడిని చింత ప్రభాకర్ దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ వార్డులో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వార్డులో బస్తీ దవాఖాన ఏర్పాటుచేయాలని కాలనీ వాసులు వినతి చేశారని, అందుకు తగు చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిడిసి మాజీ చైర్మన్ విజేందర్‌రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, కసిని శ్రీకాంత్, విక్రాంత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కుప్పానగర్ గణేశుడిని దర్శించుకున్న ఎస్ఐ

కుప్పానగర్‌లో గణేశుకుని పూజలు చేసిన ఎస్ఐ రాజేందర్‌రెడ్డి

ఝరాసంగం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త: మండలంలోని కుప్పానగర్ గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయ వద్ద అంబేద్కర్ సేన గణేశ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుడి మండపాన్ని శుక్రవారం ఎస్ఐ రాజేందర్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి దర్శించుకున్నారు. లంబోదరుడికి ఎస్ఐ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవ కమిటి బాధ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎస్ఐ పాల్గొని భక్తులకు పలు సూచనలు, జాగ్రత్తలు వివరించారు. ఉత్సవాలను శాంతి యుతంగా భక్తి శ్రద్దలతో జరుపుకోవాలన్నారు. పెద్దలను గౌరవించడం అలవర్చుకోవాలని వివరించారు. వినాయన నిమర్జనం రోజుల తీను కోవాల్సిన జాగ్రత్తలపై యుతకు అవగాహన కల్పించారు. ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని, ఇతరులను ఇబ్బందులు కల్గించేలా పనులు చేయరాదని హెచ్చ రించారు. గ్రామ ఉప సర్పంచ్ రవి, మాజీ ఎంపిటిసి సభ్యులు దశరత్, గ్రామస్థులు దౌలన్న, లాలు, నర్సింలు,మాణెన్న, నర్సింలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్

వందమంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ : ఎమ్మెల్యే

పటాన్‌చెరు, సెప్టెంబరు 22, ప్రభాతవార్త : ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారదిగా పనిచేస్తూ, తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎల్లప్పుడూ పెద్దపీట వేస్తున్నారని శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో విధులు నిర్వర్తిస్తు న్న జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటున్నామని తెలిపారు. గురువారం సాయంత్రం పటాన్‌చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలలో పనిచేస్తున్న 100 మంది జర్నలిస్టులకు ప్రెస్ అకాడమి చైర్మెన్ అల్లం నారాయణ, నియోజకవర్గ ప్రజాప్రతినిదులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. వీరితోపాటు కాజిపల్లి గ్రామానికి చెందిన 30 మంది రోడ్డు నిర్వా స బాధితులకు పట్టాలను అందజేశారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్‌కుమార్, జడ్పీటీసీలు సుధాకర్‌రెడ్డి, సుప్ర జా వెంకట్‌రెడ్డి, కుమార్‌గౌడ్, ఎంపీపీలు సుష్మా శ్రీ వేణుగోపాల్‌రెడ్డి, దేవానందం, ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్‌లు తుమ్మల పాండురంగారెడ్డి, లలిత సోమిరెడ్డి, రోజా బాల్‌రెడ్డి, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మెన్ రాములుగౌడ్, కార్పొరేటర్లు పుష్ప నగేష్, మాజీ ఎంపీపీలు యాదగిరియాదవ్, శ్రీశైలం యాదవ్, మాజీ కార్పొరేటర్ అంజయ్య యాదవ్, ఆయా మండలాల తహసీల్దార్‌లు, బీఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, వెంకటేష్‌గౌడ్, గోవర్ధన్‌రెడ్డి, పార్టీ మండలాల, డివిజన్ల అధ్యక్షులు అఫ్జల్, రాజేష్, షేక్ హుస్సేన్, దేవేందర్‌యాదవ్, పాండు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

నూతన చైర్మన్ బక్కి వెంకటయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి), సెప్టెంబర్ 22, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ఎస్సి,ఎస్టి కమిషన్ చైర్మన్‌గా బక్కి వెంకటయ్య నియమించిన సందర్భంగా అక్బర్‌పేటభూంపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు జీడిపల్లి రవి, పిఏసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ పోతనక రాజయ్య, అక్బర్‌పేట బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మండల కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. బక్కి వెంకటయ్య నియమకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మా పాంత్ర వాసి బక్కి వెంకటయ్యను నియమించినందుకు గాను సిఎం కేసిఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గుమ్మడిదల, సెప్టెంబరు 22, ప్రభాతవార్త : గుమ్మడిదల మండలం పరిధిలోని మంబాపూర్ గ్రామ శివారులో ఓ పరిశ్రమలో పనిచేస్తున్న యాదవ్‌గౌడ్ (47) విధులు నిర్వహించుకొని తిరిగి ఇంటికి వస్తుండగా ఈనెల 18న మార్గమధ్యలో వీధి కుక్కలు అడ్డువిచ్చ బైకుపైనుండి పడిపోగా తీవ్ర రక్తస్రావం కావడంతో 108 అంబులెన్స్‌లో మల్లారెడ్డి హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ 20 వ తేది నాడు రోజు రాత్రి సమయంలో మృతి చెందినట్లు ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

గణపతిరావుకు నివాళులు అర్పించిన బిఆర్ఎస్ ప్రముఖులు

న్యాల్‌కల్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త మండలంలోని రాజోలా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, రాజకీయ ఉద్దండులు గణపతిరావు గురువారం సాయంత్రం తిరిగిరాని లోకాలకు చేరిపోయారు. గణపతిరావు కానరాని లోకాలకు చేరినట్లు తెలుసుకున్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు శుక్రవారం రాజోలాకు చేరుకుని గణపతిరావు పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నరోత్తం, మాజీ జడ్పీటిసి సభ్యులు బ్యాత చంద్రప్ప, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ము న్నూర్ రవీందర్, నాయకులు బస్వరాజ్ పాటిల్, తుక్కారెడ్డి, రవికుమార్, చంద్రప్ప, దేవదాస్, శ్రీనివాస్, యోహాన్, హనీఫ్, రాజేందర్‌రెడ్డి, జర్నప్ప, శివకుమార్, సంగమేశ్,మల్లయ్యస్వామి, మహ్మద్ యూసూఫ్, బాల్‌రాజ్, తదితరులు చేరుకుని గణపతిరావు పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించి గణపతిరావుకు కన్నీటి వీడ్కోలు పలికారు.

బిఆర్ఎస్ నేత గణపతిరావు పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

ప్రభుత్వ చట్టాలపై విద్యార్థులకు అవగాహన

అక్బర్‌పేటభూంపల్లి ఎస్ఐ భువనేశ్వర్ రావు

దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి), సెప్టెంబర్ 22, ప్రభాతవార్త: ప్రభుత్వ చట్టలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని, ఎప్పుడైతే విద్యార్థులు ప్రభుత్వ చట్టాలపై అవగాహన కలిగి ఉంటారో అప్పుడే విద్యార్థులు మంచి మార్గంలో నడుచుకుంటారని అక్బర్‌పేటభూంపల్లి ఎస్ఐ భువనేశ్వర్ రావు అన్నారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశాలమేరకు శుక్రవారం అక్బర్‌పేటభూంపల్లి మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ భువనేశ్వర్ రావు మాట్లాడుతూ అందరు కలసి మేలసి ఉండాలని జూనియర్, సీనయర్ అంటు తేడా లేకుండా అందరు కలసి చదువుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని పెట్టుకుని చదువాలని, మంచి చదువులు చదివి గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. బాల్యవివాహాలు, మానవ అక్రమ రవాణా గురించి సమాచారం ఉంటే పోలీస్ సిబ్బందికి తెలుపాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. సెల్‌ఫోన్ అవసరం నిమ్మితం వినియోగించాలని, ఎవరు కూడా సైబర్ నేరాలకు గురికావద్దన్నారు. మహిళల రక్షణ కోసం ఎల్లప్పుడు షీ టీమ్ అండగా ఉంటుందన్నారు. పాఠశాలలో గాని, మన చుట్టు పక్కల ప్రాంతంలో ఎలాంటి సంఘటనలు జరిగిన పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అత్యవసర పరిస్థితిలో 100కి కాల్ చేసి సహాయం పొందాలన్నారు. పాఠశాల ప్రాధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ, సిద్దిపేట షీటీమ్ సిబ్బంది ఏఎస్ఐ కిషన్ పవర్, మహిళా కానిస్టేబుల్ వీణ, సిబ్బంది లక్ష్మినారాయణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

సోయపంటను పరిశీలించిన వ్యవసాయ అధికారి

కంగ్టి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న సోయ పంటలను వ్యవసాయ అధికారి శుక్రవారం పరిశీలించారు. రైతులు పండిస్తున్న పంటకు కాండం కుళ్లు, స్టెమ్ ఫ్లై తెగులు సోకినట్లు గుర్తించామన్నారు. గతంలో అధిక రోజులు వర్షాభావ పరిస్థితులు ఉండటం, తరువాత ఎడతెరిపి లేకుండా వర్షాలు కురియడంతో రాత్రి ఉష్ణాగ్రతలు తక్కువగా ఉన్నప్పుటు ఇలాంటి తెగులు సోకుతాయని రైతులకు వివరించారు. తెగులు నివారణకు ఎకరానికి అంప్లిగో 80 మిల్లీ లీటర్లు, టబ్యుకొనజోల్ లేదా ప్రొపికోనోజోల్ 250మిల్లీ గ్రామాలులను కలిపి పంటపై పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.

29న భవాని నవరాత్రి దక్షలు స్వీకారం

కంగ్టి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త: ఈ నెల 29వ తారీఖున మండలంలోని ముకుందన్ నాయక్ తండాలో శ్రీశ్రీశ్రీ బాబు సింగ్ మహారాజ్ సమక్షంలో శ్రీ భవాని మాత నవరాత్రి దీక్షల స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ముకుంద్ నాయక్ తండా వాసులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 28న బాబు సింగ్ మహారాజ్ ముకుంద్ నాయక్ తండాకు చేరుకుంటారన్నారు. 29న ఉదయం 5.45 గంటలకు దీక్షలను బాబు మహారాజ్ భక్తులకు అందచేస్తారన్నారు. దీక్షలను స్వీకరించే భక్తులు తెల్లని దోవతి, ఎర్ర రంగు చొక్కా (అంగి), గులాబి శాలువాలను స్వీకరించాల్సి ఉంటుందని, అందుకు దీక్షలు తీసుకునే భక్తులు దోవతి, అంగి, శాలువాలతో చేరుకోవాలని వివరించారు. దీక్షలు స్వీకరించిన భక్తులు అక్టోబరు 19న పౌరాదేవి చేరుకుని దీక్షలను విరమణ చేయాల్సి ఉంటుందన్నారు.

చెక్కులు అందజేసిన జడ్పీటిసి

కంగ్టి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త: ఉమ్మడి కంగ్టి మండలంలోని తడ్కల్ మండలంలో గురువారం జడ్పీటిసి సభ్యురాలు లలిత ఆంజనేయులు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందచేశారు. ఆయా గ్రామాలకు చెందిన 5 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు జడ్పీటిసి లబ్దిదారులకు చెక్కులు అందించారు. కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు ఆహ్మద్, సర్పంచ్ గడ్డం మనోహర్, ఎంపిటిసి సభ్యులు శ్రీకాంత్, సొసైటీ డైరెక్టర్ హనుమంత్‌రెడ్డి, ఆత్మకమిటి డైరెక్టర్ రమేష్, నాయకులు కాపార్తి దత్తు సేట్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, నరేంర్, సుమేర్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు యువకుడి మృతి

దుబ్బాక, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త: సంఘీక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలలో నెట్‌వర్క్ టవర్ రిపేర్‌కి ఎక్కిన యువకుడు ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి మృతి చెందిన సంఘటన దుబ్బాక మండల పరిధిలో రామక్కపేట గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్ఐ గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామంలో గురుకుల సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలలో ఉన్న ఇంటర్నెట్ టవర్ మరమ్మతుకై శుక్రవారం టవర్ ఎక్కి రిపేర్ చేస్తున్న క్రమంలో కాలు జారి ప్రమాదవశాత్తు టవర్‌పై నుండి కింద పడి కమ్మరి రంజిత్ కుమార్(30) అక్కడికక్కడే మృతి చెందాడు. ఇట్టి విషయాన్ని ఆసతి గృహ అధికారులు దుబ్బాక పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకోవాడం జరిగిందన్నారు. మృతుని స్వగ్రామం చేగుంట మండలంలోని ఉల్లితిమ్మాయిపల్లి గ్రామస్తుడిగా గుర్తించడం జరిగిందన్నారు. మృతునికి భార్య ఉంది. ఇట్టి మృతిపై కేసు నమోదు చేసి దార్యప్తు చేపట్టడం జరిగిందన్నారు. మృత దేహన్ని పోస్టుమార్టం నిమ్మితం దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రికి తరలిచడం జరిగిందని ఎస్ఐ గంగరాజు తెలిపారు.

బిజెపి కార్యకర్తకు అండగా గోదావరి అంజిరెడ్డి

గుమ్మడిదల, సెప్టెంబరు 22, ప్రభాతవార్త : గుమ్మడిదల మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు కుమ్మరి సుధాకర్ 15 రోజుల క్రితం ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోవడం జరిగింది. వారికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా వారిద్దరి కుమార్తెలకు 20 వేల చొప్పున 40 వేల రూపాయల చెక్కును సుధాకర్ భార్య రాణికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజెపి మండల అధ్యక్షుడు చింతల యాదగిరి ముదిరాజ్, యువమోర్చా అధ్యక్షుడు అంజిరెడ్డి, కానుకుంట ఉప సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, వార్డు మెంబర్ కిషోర్, యువమోర్చా ప్రధాన కార్యదర్శి భాస్కర్‌గౌడ్, శక్తి కేంద్ర ఇంచార్జి బుచ్చగారి రామ్‌రెడ్డి, అధ్యక్షుడు కె. మురళిచారి, రాజశేఖర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, రామ్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ముత్యాలగౌడ్, గంగాధర్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

డిసిసిబి మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరుతున్న కాశీంపూర్ కాంగ్రెస్ నాయకులు

బిజెపిలో చేరిన కాశీంపూర్ కాంగ్రెస్ నాయకులు

జహీరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త: మండలంలోని కాశీంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ యం జైపాల్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం బిజెపిలో చేరారు. జహీరాబాద్ పట్టణంలోని జైపాల్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీలో చేరిన నాయకులు రవి యాదవ్, లింగన్న, వంశీ, అంజన్న, సదానంద్, సిద్దు, దశరథ్, రవీందర్, దిలీప్, వెంకట్, మారుతి, రవి, దేవేందర్ తదితరులను జైపాల్‌రెడ్డి పార్టీ ఖండువాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజనర్సింహా రాంచందర్, జిల్లా అధికార ప్రతినిధి పి సుధీర్‌కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, న్యాయవాది బుచ్చిరెడ్డి, రాచన్న, మోమన్, తుకారాం ముదిరాజ్, అఫ్సర్ దిల్‌దార్ తదితరులు పాల్గొన్నారు.

23 నుంచి దర్గా 38వ ఉర్సు ఉత్సవాలు

ఉత్సవాలకు ముస్తాబైన దర్గా